
విలేకరులు కావలెను
ప్రముఖ సూర్య జాతీయ దినపత్రికలో
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో
లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ రూరల్, అశ్వాపురం, మణుగూరు రూరల్, కరకగూడెం, అశ్వారావుపేట రూరల్, చర్ల, భద్రాచలం(కల్చరల్)
పనిచేయుటకు అనుభవం కలిగిన విలేకరులు కావలెను
వివరాలకు : జిల్లా బ్యూరో ఎండి షఫీ, సెల్ : 97047 43255



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం 21, ఏప్రిల్ 2024


# ఏజెన్సీ చట్టాలకు తూట్లు

- నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు
- కాలువను సైతం కబ్జా చేసి యథేచ్ఛగా కట్టడాలు
- అక్రమ నిర్మాణాలకు కేంద్రంగా ప్రశాంతి నగర్ పంచాయతీ
- అధికారుల ఆదేశాలు సైతం ఖాతరు చేయని నిర్మాణదారులు
- ఎన్ని నోటీసులు ఇచ్చినా.. ఎంఆర్‌వో కబురు పంపినా నో రియాక్షన్
- నేడో రేపో అక్రమ నిర్మాణంపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు..
- కూల్చివేతకు యాక్షన్ సిద్ధం...?

**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్) -** ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఖాళీ జాగా ఎక్కడ కనిపిస్తే అక్కడ నిర్మాణాలు చేపడతున్నారు కొందరు ప్రబుద్ధులు. అందుకు ఇటీవల కాలంలో ప్రధాన కేంద్ర బిందువుగా మారింది ప్రశాంతి నగర్ పంచాయతీ. కొత్తగూడెం%-%విజయవాడ ప్రధాన రహదారికి పక్కనే ఉండడంతో ఈ ప్రాంతంలో ఉన్న భూమికి రూ.కోట్లలో డిమాండ్ పెరిగింది. దీంతో కొందరు బడాబాబులు ఖాళీ జాగా కనిపిస్తే దానిపై కన్నేసి అక్రమ నిర్మాణాలకు తెర తీస్తున్నారు. ఈ నిర్మాణాలు ఆపాలని పంచాయతీ అధికారులు ఎన్ని నోటీసులు ఇచ్చినా ఖాతరు చేయకుండా యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళ్తే..



2 లో..

# ఉగాది ఉత్సవాలు విజయవంతం చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు

పాల్వంచ కళాపరిషత్



2 లో..



# నేడే జిల్లా ఆర్యవైశ్య సంఘం ఎన్నికలకు నామినేషన్

-బరిలో పల్లపోతు వాసు, దార రమేష్
-పోటా పోటీగా జిల్లాలో ప్రచారాలు
-ఎవరికి వారు తగ్గేదేలే అంటున్నా అభ్యర్థులు



2 లో..



# అసెంబ్లీ సెగ్మెంట్ స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాల తరలింపు

- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా



2 లో..

**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)-** అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాలను తరలిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ శనివారం అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి ఆర్‌డిఓ కార్యాలయంలో గల ఈవీఎం గోదామును పరిశీలించారు.

# ఏజెన్సీ చట్టాలకు తూట్లు

చుంచుపల్లి మండల పరిధిలోని ప్రశాంతి నగర పంచాయతీలో రైతు వేదిక పక్కన గ్రామ పంచాయతీ నుండి కానీ.. రెవెన్యూ అధికారుల నుండి కానీ ఎలాంటి అనుమతులు లేకుండా ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ నిర్మాణంపై సదరు నిర్మాణదారునికి ఎన్ని నోటీసులు ఇచ్చినా కనీసం పట్టించుకోకుండా అక్రమంగా నిర్మాణం చేపడుతున్నాడు. దీనిపై గ్రామ పంచాయతీ సెక్రెటరీ మండల తహశీల్దార్‌కు సమాచారం అందించగా.. సదరు నిర్మాణదారుడిని భూమికి సంబంధించిన పత్రాలను తీసుకుని రెవెన్యూ కార్యాలయంలో అందజేయాలని ఆదేశాలు ఇచ్చినా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తూ... తనకేమీ



పట్టనట్టుగా నిర్మాణం చేపడుతున్నాడు. కాగా శనివారం సదరు నిర్మాణ ప్రాంతానికి వెళ్లిన పంచాయతీ సెక్రెటరీ అక్కడ జరుగుతున్న పనులను ఆపించి చుంచుపల్లి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేసారు. దీనిపై స్పందించిన ఆర్ఐ వెంటనే మరో నోటీసు జారీ చేసి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. దీంతో పంచాయతీ సిబ్బంది సదరు నిర్మాణదారునికి నోటీసలు జారీ చేశారు. కాగా నిర్మాణం ఆపకుంటే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి రెవెన్యూ సిబ్బంది సమక్షంలో సదరు అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసేందుకు చర్యలు తీసుకుంటామని పంచాయతీ సెక్రెటరీ తెలిపారు.

# ఉగాది ఉత్సవాలు విజయవంతం చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు








పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) -ఏప్రిల్ 9,10,11 తేదీలలో 3 రోజులపాటు జరిగిన ఉగాది ఉత్సవాలను జయప్రదం చేసిన పాల్వంచ పట్టణ ప్రజలు, కవులు, కళాకారులకు పాల్వంచ కళా పరిషత్ శనివారం అభినందనలు తెలిపింది. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా పాల్వంచలోని వేణుగోపాల్ థియేటర్ ప్రాంగణంలో పాల్వంచ కళా పరిషత్ ఉగాది ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

**-ఉగాది ఉత్సవాల ప్రారంభ సంబరాలు:**

ఏప్రిల్ 9న అంగరంగ వైభవంగా ప్రారంభమైన ఉగాది ఉత్సవాలకు మొదటిరోజు కొత్తగూడెం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జి.భానుమతి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. బ్రహ్మశ్రీ గోడవర్తి సంపత్ కుమార్ అప్పలా చార్యులు పంచాంగ శ్రవణం వినిపించారు. అనంతరం మొదటిరోజు ఉగాది ఉత్సవాల్లో వరలక్ష్మి నృత్యాలయం వారు చేసిన భరతనాట్యం, బేరాల లక్ష్మీ బృందం చేసిన కోలాటం నృత్యం రమాదేవి బృందం చే కూచిపూడి నృత్యం, జై భీమ్ కళాబృందం జానపద నృత్యాలు అందర్నీ అంతగానో ఆకట్టుకున్నాయి. ఖమ్మం కామెడీ కింగ్ వారి హాస్య వల్లరీ, ఫైర్ డాన్స్ ప్రదర్శనలు అందరి మన్ననలు పొందారు.

**-బొమ్మ తో మస్తు జోకులు :**

అంతర్జాతీయ ప్రముఖ మిమిక్రీ కళాకారుడు సిల్వర్ స్టార్ చేసిన వెంట్రి లాక్విజం అందర్నీ కడుపుబ్బ నవ్వించింది. సిల్వర్ స్టార్ టాలెంట్ కు అక్కడ ఉన్న వారంతా మంత్రముగ్ధులయ్యారు. షో అయ్యే వరకు ప్రతి ఒక్కరు ఎంతగానో ఎంజాయ్ చేశారు.

**-ప్రతిభావంతులకు సన్మానం:**

ఏప్రిల్ 9న జరిగిన కార్యక్రమంలో ఉగాది పురస్కారాన్ని ప్రముఖ వైద్యులు డాక్టర్ వాసిరెడ్డి రమేష్ బాబుకు ఉగాది ఉత్సవ కమిటీ అందజేసింది. అదేవిధంగా 10వ తేదీన జరిగిన సభ కార్యక్రమంలో జర్నలిజం రంగంలో విశేష సేవలందిస్తున్న సీనియర్ జర్నలిస్ట్ సయ్యద్ నుమాన్, ప్రజలకు వైద్య సేవనందిస్తున్న డాక్టర్ రావులపల్లి సునీల్ కుమార్ లను ఉగాది ఉత్సవ కమిటీ ఘనంగా సత్కరించింది.

**-సభా కార్యక్రమం.. సాంస్కృతిక ప్రదర్శనలు:**

ఏప్రిల్ 11న జరిగిన సభా కార్యక్రమంలో ఎస్.కె మున్నా బృందం నాదస్వరం, జి శ్యామ్ మాస్టర్ శిష్య బృందం చే భరతనాట్యం జానపద నృత్యాలు, ఎస్.కె కాసిం చే శ్రీ మహా విష్ణు పానుపు సేవ - నృత్యరూపకం, వరంగల్ జానపద కళాకారుల బృందం చే పల్లె కలలు నృత్య రూపకం ప్రదర్శనలు ప్రతి ఒక్కరిని ఎంతగానో అలరించింది.

**-ప్రశంసల వెల్లువ:**

పాల్వంచ కళా పరిషత్ ఉగాది ఉత్సవాలకు ప్రజలు, ప్రముఖులు, స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రశంసిస్తున్నారు. పండగ అంటే సినిమాలకు, షికారులకు వెళ్తూ యువత మన సంస్కృతి సంప్రదాయం మరిచిపోతున్న రోజుల్లో మన తెలుగువారి నూతన సంవత్సరం "ఉగాది" విశిష్టతను అందరికీ తెలిసేలా ఉగాది ఉత్సవాలను పాల్వంచ కళా పరిషత్ వారు 3,4 రోజులపాటు ప్రతి ఏడాది నిర్వహించడం గొప్ప విషయమని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ ఉగాది ఉత్సవాలు కళాపరిషత్ కమిటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ బిక్కసాని సుధాకర్ రావు, అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి వేముల కొండలరావు, ఉపాధ్యక్షులు డాక్టర్ నామా బుచ్చయ్య, గొర్రెపాటి రమేష్, కోశాధికారి లింగమూర్తి, సహాయ కార్యదర్శి ఇంటూరి రవి తదితరుల నేతృత్వంలో విజయవంతంగా ముగిసాయి.

# అసెంబ్లీ సెగ్మెంట్ స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాల తరలింపు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో ఉన్న 5 అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూమ్‌లకు మొదటి ఈవిఎం ర్యాండమైజేషన్ లో కేటాయించిన ఈవిఎం యంత్రాలను తరలిస్తున్నామని, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 316 బ్యాలెట్ యూనిట్లు, 316 కంట్రోల్ యూనిట్లు, 354 వివిప్యాట్లు రామచంద్ర డిగ్రీ కాలేజ్ స్ట్రాంగ్ రూమ్‌లో భద్ర పరచడం జరుగుతుందని అన్నారు.భద్రాచలం అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 225 బ్యాలెట్ యూనిట్లు, 225 కంట్రోల్ యూనిట్లు, 252 వివిప్యాట్లు గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో, అశ్వరావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 230 బ్యాలెట్ యూనిట్లు, 230 కంట్రోల్ యూనిట్లు,



257 వివిప్యాట్లు అశ్వరావుపేటలోని అగ్రికల్చరల్ యూనివర్సిటీ కాలేజీలో భద్ర పర్చడం జరుగుతుందని,ఇల్లందు అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 302 బ్యాలెట్ యూనిట్లు,302 కంట్రోల్ యూనిట్లు,338 వివి ప్యాడ్లు, ఇల్లందు సింగరేణి బాలికల పాఠశాలలో భద్రపరిచినట్లు, పినపాక అసెంబ్లీ సిగ్మెంటు కేటాయించిన 312 బ్యాలెట్ యూనిట్లు,312 కంట్రోల్ యూనిట్లు,350 వివి ప్యాట్లు మణుగూరుజిల్లా పరిషత్ హైస్కూల్లో భద్రపరిచినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ , కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల విభాగం తాసిల్దార్ దార ప్రసాద్ కొత్తగూడెం ఎంఆర్ఓ పుల్లయ్య, బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర కామేష్, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సమితి సభ్యులు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ అగర్వాల్ సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# గ్రామీణ పేద విద్యార్థులకు ఉచిత ఇంటర్మీడియట్ విద్య

**- జిల్లాలోని కళాశాల నుంచి దరఖాస్తుల ఆహ్వానం**

**- ఈ నెల 27 దరఖాస్తులకు చివరి తేదీ**

**- జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి**

పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) - గ్రామీణ ప్రాంత పేద విద్యార్థినీ, విద్యా విద్యార్థులకు ఉచిత ఇంటర్మీడియట్, యం.సిట్ కార్పొరేట్ విద్యను అందించుటకు కార్పొరేట్ కాలేజీ పథకం 2024-25 ద్వారా ప్రతిభావంతులైన జిల్లా లోని గుర్తింపు పొందిన, విద్యార్థుల పోటీ పరీక్షలలోఉత్తమ పలితాలు సాదించిన పేరు ప్రఖ్యాతులు కలిగిన ప్రైవేట్ జూనియర్ కళాశాలలు, విద్యాసంస్థల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన కళాశా లలో విశాలమైన వసతి భవనములు. కనీస మౌళిక సదుపాయూలు కలిగి ఉండవలెనని పేర్కొన్నారు. నాణ్యతతో నిర్మించిన భవనములు, అగ్ని నివారణ సదుపాయములు కలిగి ఉండాలని, తరగతులు నిర్వహించుటకుగాను వసతి సౌకర్యాలు కల్పించుటకుగాను ఇండోర్, ఔట్ డోర్ కార్యక్రమాలు నిర్వహించుటకుగాను మంచి వసతులతో కూడిన భవనములు కలిగి ఉండాలి. గడిచిన 3 సంవత్సరములలో కళాశాల యొక్క ఉత్తీర్ణతా 90 శాతమునకు పైగా కలిగి ఉంటూ 50 శాతం పైగా ప్రదమ శ్రేణి ఉత్తీర్ణత, డిస్టింక్షన్ సాధించి ఉండాలి.యం.సట్/ఐఐటి/ జాఇఇ / ఏఐఇఇఇ పోటీ పరీక్షలలో అత్యున్నత పలితాలు సాదించి, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, పూర్తిస్థాయి సామర్థ్యం కలిగి ప్రయోగశాలలు కలిగి ఉండాలి. ప్యాకల్టీ యొక్క సి.వి.లు పరిజ్ఞానమును కమిటీ వారిచే పరిశీలింపబడునని, జిల్లాలోని కళాశాలలు మాత్రమే పరిగణనలోనికి తీసుకొనబడునని పేర్కొన్నారు. ఈ పథకం క్రింది కళాశాలలను కోనసాగించుటకు కళాశాల పలితాలు, విద్యార్థుల అభిప్రాయ సేకరణ పరిగణనలోనికి తీసుకోవడం జరుగుతుంది. ప్రభుత్వ ఆదేశాలననుసరించి ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకున్నటువంటి కళాశాలలు జిల్లా సెలక్షన్ కమిటీ వారి ద్వారా షార్ట్ లిస్ట్ చెయ్యబడుతుందని, ఆసక్తి కలిగిన కళాశాలలు వెబ్ సైట్ నందు ఈనెల 27వ తేదీలోగా నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు పాల్వంచలోని ఐడిఓసి లో గల జిల్లా షెడ్యూల్డ్ కులాల అబివృద్ధి శాఖ కార్యాలయంలో సంప్రదించవలెను.

# నేడే జిల్లా ఆర్యవైశ్య సంఘం ఎన్నికలకు నామినేషన్

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) -భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఎన్నికల ప్రక్రియకు నేడే నామినేషన్లు. ఈ నెల 28వ తేదీన స్థానిక మెడికల్ అసోసియేషన్ భవన ఆవరణలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ జిల్లా సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేసిన నాటినుండి ఎన్నికల బరిలో నిలిచిన పల్లపోతు వాసు దేవరావు , దార రమేష్ లు జిల్లాలోని 21 మండలాల్లో ఎన్నికల ప్రచారాన్ని పోటా పోటీగా వారి వారి అనుయాయులతో కలిసి విస్తృత ప్రజారాన్ని నిర్వహించారు. సహజంగా 100 యేండ్ల చరిత్ర కలిగిన ఆర్యవైశ్య సంఘానికి ఎన్నికల ప్రక్రియ లేకుండానే బరిలో నిలిచిన అభ్యర్థులను సముదాయించి ఏకగ్రీవంగా ఎన్నికలను నిర్వహించడం జరిగింది. అయితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏర్పాటైన అనంతరం ఈ సంఘానికి జరిగిన ఎన్నికలను ఆ సంఘంలోని పెద్ద మనుషులు జిల్లా , రాష్ట్ర కమిటీ నాయకులు ఇరు వర్గాలను సముదాయించి ఏకగ్రీవం చేసేందుకు విశ్వప్రయత్నం చేసారు. పెద్ద మనుషులు చేసిన ప్రయత్నం విఫలం కావడంతో తప్పనిసరిగా ఎన్నికలు జరిగే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. 3వ దఫా జరుగుతున్నా ఎన్నికల బరిలో నిలుచున్నా ఇరువురు అభ్యర్థులు తగ్గేదేలేదంటూ భీష్మించుకుని కూర్చున్నారు. ఇరువురు అభ్యర్థులు తననే గెలిపించాలంటూ ఆర్య వైశ్య మండల కమిటీ నాయకులతో సుదీర్ఘ చర్చలు జరిపారు. ఈ ఎన్నికల్లో 314 మంది ఓటర్లు త,ఆ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. జిల్లా సంఘం అధ్యక్షుడిగా గెలిచినా వారెవరైనా జిల్లాలోని పేద వైశ్యుల సంక్షేమానికి పాటుపడతామని హామీలు గుప్పించారు. కాగా ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కోసం నోరు మెదపని జిల్లాలోని మాజీ అధ్యక్షులు ప్రస్తుతం బరిలో నిలిచిన అభ్యర్థులు కూడా పేద ఆర్య వైశ్యులకు ఎలాంటి మేలు చేస్తారో అర్థం కానీ పరిస్థితులు ఉన్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా చైర్ మెన్ గా హైదరాబాద్ కి చెందిన కల్వల సుజాతను నియమించారు.ఆనాటి నుండి పెదవి విరిచిన ఆర్య వైశ్య సంఘ పెద్దలు ఎన్నికలు అనగానే ప్రతి ఒక్కరు పదవులు తమకే కావాలంటూ తిరుగుతున్నారు.ఈ ఎన్నికలకు ఖమ్మం జిల్లా మాజీ కమిటీ అధ్యక్షులు గేల్లా జగన్మోహన్ రావు ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తున్నారు.

# కార్మికుల పని వేలలు మార్చండి




### -ఇల్లందు ఏరియా జీఎం కు ఏఐటీయూసీ వినతి

ఇల్లందు,సూర్య (మేజర్ న్యూస్)-ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ ఆద్వర్యంలో శనివారం సింగరేణి ఉపరితల గనుల్లో పని వేళలు మార్చాలని స్థానిక జీఎం జాన్ ఆనంద్ కు ఏఐటీయు సీ బృందం వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ లు మాట్లాడుతూ రోజు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతుండంతో కార్మికులు విధులు నిర్వహించడం ఇబ్బందులు పడుతున్నారాని ఎండ వేడిమి రోజు45 డిగ్రీలపైగా తీవ్రత ఉంటుందని తీవ్రమైన వడగాల్పులు వీస్తున్నాయని ఇలాంటి పరిస్థితుల్లో కార్మికులు విధులు నిర్వహించడం మూలానా కార్మికులు ఆనారోగ్యంకు గురిఅయ్యో ప్రమాదం ఉందన్నారు. అందువలన కార్మికుల సంక్షేమం, ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని యాజమాన్యం వేంటనె పనివేళల్లో మార్చాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు,క్లర్క్ స్టాఫ్ ఇంచార్జి షెక్ ముస్తఫా,బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు కొరిమి సుందర్, సంజీవ చారి,హూసేన్, టిజేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులొత్ కృష్ణ, బానోత్ బాలాజీ,తిరుపతి, అజ్మీరా కిషోర్, లచ్చిరామ్, వెంగళ రవి, రంజిత్, దాట్ల శ్రీకాంత్,జక్కుల శ్రీనివాస్, సిద్దార్థ్,ఖాదర్,తిరుమల రావు, చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో పూజలు చేసిన అదనపు కలెక్టర్..




అన్నపురెడ్డిపల్లి,సూర్య(మేజర్ న్యూస్) – మండల కేంద్రంలోని శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయాన్ని శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కుటుంబ సమేతంగా సందర్శించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. తొలితవారికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి వస్త్రాలను కప్పి తీర్ధ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు. అనంతరం ఆయన ఆలయ ప్రాంగణంలో ఉన్న విగ్రహమూర్తులను సందర్శించి ఆలయ ప్రాముఖ్యత గురించి తెలుసుకున్నారు.

# ఉపాధి హామీ కూలీలకునీరు, నీడ సౌకర్యం కల్పించాలి

### -ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్



టేకులపల్లి ,సూర్య (మేజర్ న్యూస్)– ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో నీరు, నీడ,ప్రధమ చికిత్స సౌకర్యాలను విధిగా కల్పించాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ డిమాండ్ చేశారు. శనివారం టేకులపల్లిమండలంలోని తుమ్మలచెలక ఉపాధి హామీకూలీలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు .కూలీలు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వేసవికాలంలో జీవనం కోసం ఉపాధి పని చేస్తున్న కూలీలకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని, సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం ఉపాధి హామీ వేతనాలు అందలేదని వాటిని తక్షణమే ఉపాధి హామీ కూలి ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు అందజేయాలని కోరారు.కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 750 రూపాయలు కూలి ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఊకే రామకృష్ణ , చింత. రవి, సువర్ణభాక రాంబాబు,వీసం రెడ్డయ్య,బుచ్చయ్య,కోరం లక్ష్మి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండలు మండుతున్నాయి.. పని వేళలు మార్చండి

### -ఐఎఫ్ టియు ఆధ్వర్యంలో జిఎం కి వినతి పత్రం అందజేసిన కాంట్రాక్ట్ కార్మికులు



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్) – ప్రతి సంవత్సరం మేలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయితే ఈ సంవత్సరం ఏప్రియల్ నెలలోనే ఎండలు దంచి కొడుతున్నాయని దయచేసి యాజమాన్యం స్పందించి పని వేళలు మార్చాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు శనివారం సాయంత్రం ఏరియా ఎస్ ఓ టు జిఎం బి శ్యాంసుందర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో పారిశుధ్యం రోడ్స్ క్లీనింగ్, ఉద్యానవనాల కాంటాక్ట్ కార్మికుల పని వేళలు మార్చాలని యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని కోరారు. అదేవిధంగా కాంటాక్ట్ కార్మికులందరికీ వాహన డ్రైవర్లకు పర్మినెంట్ కార్మికులకు ఇచ్చినట్లుగా ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లు అందజేయాలన్నారు. 2024 మార్చి 31 వరకు అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికుల సి ఎం పి ఎఫ్ జమ వివరాలతో కూడిన పాస్ బుక్ లు ఇవ్వాలని, ఏదైనా అత్యవసర పనులపై విధులకు హాజరుకాలేని కాంటాక్ట్ కార్మికులకు విధిస్తున్న అమానవీయ పెనాల్టీ రద్దు చేయాలన్నారు. సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు కే గురుమూర్తి, కే నాగేశ్వరరావు, ఎం వెంకటేశ్వర్లు, యూ . శివరామకృష్ణ, జె సత్యవతి కే రమణ, సిహెచ్ నాగమణి, కే రమాదేవి, వి అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ నాయకుని మృతికి సంతాపం తెలిపిన సిపిఐ నాయకులు



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) – పాల్వంచ నెహ్రూ నగర్ స్పాంజ్ ఐరన్ ఎన్ఎండిసి లొ ఉద్యోగం చేస్తున్నఏఐటీయూసీ యూనియన్ నాయకులు సికా దామోదర్ అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతి వార్త తెలుసుకొని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి నాగేశ్వరరావు, అల్లి కాంతయ్య కే నాగేశ్వరరావు తదితరులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి, సంతాపం తెలిపారు.

# వైభవంగా శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)– మండల కేంద్రంలో ప్రఖ్యాతిగాంచిన వైష్ణవాలయం శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం శ్రీ బాలాజీ కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకం, పుష్పార్చన, అష్టోత్తరం, గోత్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు శ్రీదేవి భూదేవితో శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని సంప్రదాయ రీతిలో , మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో జరిపించారు.స్వామివారి కళ్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు పంపిణీ చేశారు.

# ఈనెల 28న ఆరవ తరగతి ప్రవేశాలపరీక్ష.

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – ఈ నెల 28న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలలో 6వ తరగతిలో ప్రవేశాల కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు టేకులపల్లి మండలంలోని బద్దుతండా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ ప్రిన్సిపల్ భద్రయ్య శనివారం ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసిన విద్యార్థులు అడ్మిట్ కార్డును డౌన్లోడ్ చేసుకోవాలని, తమకు కేటాయించిన పరీక్ష కేంద్రానికి తగిన నిర్ణిత సమయంలో హాజరుకావాలని కోరారు.ఏకలవ్య మోడల్ గురుకుల ప్రవేశ పరీక్ష రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# మహిళ మెడలోని బంగారు గొలుసు అపహరణ

**- ఆరు బయట నిద్రిస్తుండగా జరిగిన ఘటన**
**- డాగ్ స్క్వాడ్ తో పోలిసులు తనిఖీలు**







చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) – ఆరు బయట నిద్రిస్తున్న మహిళా మెడలో నుంచి బంగారు గొలుసు అపహరణ గురైన ఘటన మండల పరిధిలో జరిగింది. బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మహబూబాబాద్ జిల్లా మన్నెగూడెం గ్రామానికి చెందిన బానోత్ రంగమ్మ, అతని భర్త రాములు, ఇద్దరు కలిసి తన పుట్టిల్లు అయినా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలోని తేజవత్ లక్ష్మణ్ ఇంటికి వచ్చారు. శుక్రవారం అందరూ కలిసి రాత్రి భోజనం చేసారు. ఎండాకాలం కావడంతో అందరూ కలిసి ఆరుబయట పడుకున్నారు. శనివారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి రంగమ్మ మెడలో ఉన్న బంగారు తాళిబొట్టును కట్ చేసి అపహరించుకొని వెళ్ళాడు. ముందుగా ఒకపక్క కట్ చేసి గొలుసు రాకపోవడంతో రెండు ముక్కలు చేసి ఒక మొక్కను ఎత్తుకొని వెళ్ళాడు. వెంటనే నిద్రలో నుంచి మేల్కొన్న ఆమె అతనిని చూసి కేకలు వేయడంతో అక్కడి నుంచి దొంగ పారిపోయాడు. వెంటనే వందకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. బాధితురాలు ఇచ్చిన పిర్యాదు మేరకు జూలూరుపాడు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ఏ ఇంద్రసేనారెడ్డి, చంద్రుగొండ సబ్ ఇన్స్పెక్టర్ మాచినేని రవి, బెండలపాడు వెళ్లి ఘటన జరిగిన ప్రదేశాన్ని డాగ్ స్క్వాడ్ బృందం ద్వారా రంగంలోకి దిగి క్షుణ్ణంగా దర్యాప్తు చేపట్టారు.

## ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం రూ 500లు ఇవ్వాలి

**– అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్**




చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) –జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు కనీస వేతనం రోజుకి రూ. 500 లు ఇవ్వాలని అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు ఎస్కే ఉమర్ డిమాండ్ చేశారు. శనివారం చంద్రుగొండ మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో పరిశీలించి ఉపాధి హామీ కార్మికుల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్కే ఉమర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ కూలీల పట్ల నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారన్నారు. ఉపాధి కార్మికులకు గడ్డ పలుగు, పారా, బొచ్చ, మెడికల్ కిట్లను, వెంటనే అందజేయాలన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని సమయపాలనను తగ్గించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ కూలీలకు రూ 300 లు వేస్తానని చెప్పి కొలతల పేరుతో కోత విధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కొలతల పేరుతో కార్మికులను ఇబ్బంది పెట్టకుండా కనీస వేతనం రూ 500 లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రమాదంలో చనిపోతే రూ 50 లక్షల ఎక్స్గ్రేషియా, చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వరికుటి వెంకట్రావు, జి సత్యనారాయణ, కృష్ణ, మంగయ్య, వెంకటస్వామి, లాలయ్య, సైదయ్య, నాగరాజు, శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం అదనపు జిల్లా జడ్జి బదిలీ



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ ప్రభుత్వంఅన్ని జిల్లాలలో జిల్లా కోర్టులను ఏర్పాటు చేసిన క్రమంలో, అప్పటి తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు 2022 సంవత్సరం జూన్ రెండున ఖమ్మం మొదటి అదనపు జిల్లా జడ్జిగా పని చేస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా జడ్జిగా ఏం శ్యామ్ శ్రీ నియమితులయ్యారు. తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 46 మంది అదనపు జిల్లా జడ్లను బదిలీ చేశారు. ఈ క్రమంలో మొదటి అదనపు జిల్లా పనిచేసి పనిచేస్తున్న ఎం శ్యాం శ్రీ ని సూర్యాపేట జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జిగా బదిలీ బదిలీ చేసినట్లుగా ఉత్తర్వులు అందాయి.

## రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే కాంగ్రెస్ కార్యకర్తల ధ్యేయం

**-డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) – దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన గాంధీ కుటుంబం నుండి వచ్చిన ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీని భారత ప్రధానిగా చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ కార్యకర్తల కృషి చేయాలనీ డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పాల్వంచలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో పాత పాల్వంచలోని 77, 78, 79, 80 పోలింగ్ బూతుల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పట్ల, గాంధీ కుటుంబం పట్ల, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల అపారమైన నమ్మకమున్నదని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ కే సాధ్యం అనే విశ్వాసం ప్రజల్లో ఉందన్నారు. పార్లమెంట్ కు జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కార్యకర్తలు కంకణ బద్దులు కావాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కోండం వెంకన్న, పాత పాల్వంచ ముస్లిం మైనారిటీ నాయకులు ఎస్ కే ఖాజామియా, ఎస్ కే గౌస్, ఎస్ కే రెహ్మాన్, ఎస్ కే కరీం, కాంగ్రెస్ నాయకులు వజ్జల రాము, గడదేసి ప్రభాకర్, లోగాని సురేష్, లోగాని రామకృష్ణ, లోగాని వేణు, వి వి చారి, సోములపెల్లి శ్రీదేవి, కొండపల్లి తిరుపతమ్మ, మసనం శరత్, వెంకట్, దుర్గారావు, ప్రభాకర్, తేజ, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బాలోత్సవ్ విజేతలకు అభినందనలు



లక్ష్మీదేవిపల్లి ,సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ బాలోత్సవ్ విజేతలకు లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ పంచాయతీ ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం అభినందన కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ స్కూల్లో చదువుతూ బాలోత్సవంలో విజేతలైన వారికి కన్వీనర్ మద్దెల శివకుమార్, కో. కన్వీనర్ అల్లి శంకర్ చేతుల మీదుగా జ్ఞాపికలు,సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, పాఠశాల హెచ్‌ఎం,ఎం. జ్యోతిరాణి, టీచర్లు శౌరి ఇన్నయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు కళ్యాణి, శ్రీలత, స్రవంతి, స్వప్న, భాగ్యమ్మ,సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



గుండాల, సూర్య (మేజర్‌న్యూస్)– మండల పరిధిలోని పోతిరెడ్డిగూడెం గ్రామంలో పేద ఆదివాసి గిరిజన రైతులు రెండోవ పంటగా వేసుకున్న మొక్కజొన్న పంట శుక్రవారం ఎరగడి పడి కాలిపోవడంతో చేతికందిన మొక్కజొన్న పంటను రైతులు కోల్పోయారని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్( ప్రజాపంథా) నేతలు అన్నారు. ఆ పార్టీ నేతలు శనివారం పోతిరెడ్డిగూడెం గ్రామాన్ని సందర్శించి, దగ్ధమైన మొక్కజొన్న చేనులను పరిశీలించి రైతులను ఓదార్చారు. అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతుల వివరాలు, దగ్ధమైన మొక్కజొన్న పంట విస్తీర్ణం వివరాలతో గుండాల తహసిల్దార్, వ్యవసాయ శాఖ అధికారిలకు వినతి పత్రం అందజేశారు. గుండాల తహసిల్దార్, ఏవో వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి నష్టపోయిన రైతుల్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్( ప్రజాపందా) నేతలు మోకాళ్ళ ఆజాద్, పూనెం మంగయ్య, కోడూరి జగన్, పూనెం లక్ష్మయ్యలు మాట్లాడుతూ ప్రభుత్వం సకాలంలో వ్యవసాయ పెట్టుబడి అందించలేకపోవడంతో, రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దగ్గర నుంచి పెట్టుబడి తెచ్చుకొని, చేతి కందిన మొక్కజొన్న పంట దగ్ధం కావడంతో తమ అప్పులు ఎలా తీర్చాలని ఆందోళన చెందుతున్నారన్నారు . ఇప్పటికైనా మండల అధికారులు, జిల్లా అధికారులు స్పందించి మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ 80,వేలు నష్టపరిహారం చెల్లించి రైతులని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) నాయకులు వూకే శ్రావణ్, అరేం రమేష్, పూనెం ప్రభాకర్, ఈసం లక్ష్మీనారాయణ, ఊకే చిన్న పగడయ్య, వాగబోయిన మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

### కాలిపోయిన మొక్కజొన్న పంట పరిశీలన

గుండాల, సూర్య(మేజర్‌న్యూస్)– మండలపరిధిలోని పోతిరెడ్డి గూడెం గ్రామంలో శుక్రవారం ప్రమాదవశాత్తు నిప్పంటుకొని 25 ఎకరాల మొక్కజొన్న పంట దగ్ధం కావడం జరిగింది. శనివారం గుండాల జడ్పిటిసి వాగబోయిన రామక్క, గుండాల ఎంపీపీ ముక్తిసత్యం, విద్యుత్‌శాఖ ఏడి కోటేశ్వరరావు కాలిపోయిన మొక్కజొన్నపంటను పరిశీలించారు. ఈ సందర్భంగా గుండాల ఎంపీపీ ముక్తి సత్యం మాట్లాడుతూ ఎంతో కష్టపడి మొక్కజొన్న పంట వేస్తే చేతికి వచ్చే సమయంలో ప్రమాదవశాత్తు కాలిపోవడం బాధాకరమని పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం స్పందించి ఎకరాకు రూ 1లక్ష నష్టపరిహారం చెల్లించి రైతుల్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పంట నష్టం జరిగిన వివరాలను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారుల దృష్టికి గుండాల ఎంపీపీ ముక్తి సత్యం, గుండాల జడ్పిటిసి వాగబోయిన రామక్క తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు గుండాల మాజీ సర్పంచ్ కొరం సీతారాములు, వై వెంకన్న, పెండేకట్ల పెంటన్న, ఈసం కృష్ణన్న, భానోత్ లాలు, మానాల ఉపేందర్, పంట నష్టపోయిన రైతులు తదితరులు పాల్గొన్నారు.



# శిథిలావస్థలో అంగన్వాడీ కేంద్రం

## –పసి పిల్లల ప్రాణాలతో చెలగాటం






**తిరుమలాయపాలెం , సూర్య మేజర్ న్యూస్:–**

తిరుమలాయపాలెం మండల పరిధి గోలే తండా గ్రామం, అంగ ఓన్వాడీ కేంద్రం లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. సంబంధిత శాఖ అధికారుల లోపం వల్ల అంగన్వాడి కేంద్రాలు కుంటుపడుతున్నాయి అంగన్వాడి కేంద్రంలో పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు,పౌష్టక ఆహారం అందించడం కోసం 20 సంవత్సరాల క్రితం నిర్మించిన, అంగన్వాడీ కేంద్రంలో, ప్రస్తుతం 30 మంది పిల్లలు, గర్భిణీ బాలింతలు ఏడుగురు ఉన్నారు. విద్య బుద్దులు, పౌష్టక ఆహారం, అందిస్తుండే భవనం నేడు శిధిలావస్థకు చేరి పిల్లలు, గర్భిణీ స్త్రీలు, సిబ్బంది పై ఎప్పుడు కూలి పడుతుందోనని, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఈ భవనం పెచ్చులు ఊడిపడి పలుమార్లు విద్యార్థులు గాయపడిన సంఘటనలు ఉన్నాయని పలువురు గ్రామస్తులు వాపోతున్నారు. భారీ ప్రమాదం చోటు చేసుకోకముందే శిధిలావస్థలో ఉన్న అంగన్వాడీ భవనాన్ని కూల్చి వేసి నూతన భవనాన్ని నిర్మించాలని, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# దీర్ఘకాలంగా ఎర్రగడ్డను వెంటాడుతున్న సమస్య

## –పట్టించుకోని పాలకులు, –అవస్థలు పడుతున్న గ్రామ ప్రజలు





**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**

తిరుమల పాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామ ప్రజలకు మురుగు సమస్య వెంటాడు తోంది. ఎక్కడికక్కడ కాలు వలు పూడు కుపోవడంతో మురుగు తిష్ఠ వేస్తోంది. ఫలితంగా దుర్వాసనతో పాటు దోమల బెడద అధికమైంది. పాలకుల నిర్లక్ష్యం కారణంగా డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధికి నోచుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మెయిన్ రోడ్డులోని ప్రధాన కాలువలు మొదలుకొని, వార్డుల్లో ఉన్న అంతర్గత కాలువల వరకూ చుక్కనీరు ముందుకు పారే పరిస్థితి లేదు. దీంతో దోమల బెడద పెరిగిపోయి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

# ఖమ్మం పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థిగా షేక్ బాజీ బాబా నామినేషన్ దాఖలు



**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గంలో మూడో రోజు రెండు నామినేషన్లు స్వీకరించినట్లు ఖమ్మం రిటర్నింగ్ అధికారి వి.పి. గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 17– ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో స్వతంత్ర అభ్యర్థిగా షేక్ బాజి బాబా ఒక నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా, ఆధార్ పార్టీ తరఫున కుక్కల నాగయ్య రెండో సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారని ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఖమ్మం పార్లమెంటు బరిలో సామాజిక ఉద్యమ నేత

## –బి ఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్




















**ఖమ్మం సూర్య ప్రతినిధి**

గత 25 ఏళ్లుగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజా సేవలో ముందుకు సాగుతున్న బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ ఖమ్మం పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది అన్నపరెడ్డిపల్లి రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో విద్యార్థిగా ఉన్నప్పుడే ఎస్ఎఫ్ఐ సభ్యత్వాన్ని స్వీకరించి 1992 ఇంటర్మీడియట్ కళాశాలలో లో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకుడిగా విద్యార్థుల సమస్యలపై పూర్తిస్థాయిలో పనిచేయడం ప్రారంభించిన రవికుమార్ ప్రభుత్వ విద్యాసంస్థలు సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు వసతి సౌకర్యాల కల్పన స్కాలర్షిప్ లు మెస్ చార్జీల పెంపుదలపై అనేక ఉద్యమాలు నిర్వహించారు అనంతరం రాజకీయ పార్టీల్లో చురుకైన పాత్రను నిర్వహించి 1999లో బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘాన్ని స్థాపించి అంబేద్కర్ జయంతి వర్ధంతి సభలను నిర్వహిస్తూ అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరిస్తూ అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తూ పలు సేవా కార్యక్రమాలను లింగాల చేపట్టారు అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఇతర పేద వర్గాల చైతన్యం అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం కోసం రవికుమార్ రాజీలేని పోరాటాలు నిర్వహించారు దళిత చైతన్య సదస్సులు ప్రజా చైతన్య బేరి కార్యక్రమాలు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు సెమినార్లు నిర్వహించి విద్యార్థులలో సామాజిక చైతన్యాన్ని దేశభక్తిని పెంపొందించి బహుమతులు అందజేశారు 2006 లో విజయవాడలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన లింగాల రవికుమార్ రాష్ట్రంలో దళితులు గిరిజనులు బడుగు బలహీన వర్గాలు పేద వర్గాలు నిరుద్యోగులు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి ఉద్యమ కార్యాచరణ ద్వారా పలు సమస్యలను నాటి ముఖ్యమంత్రులు ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులకు తెలియజేస్తూ సమస్యల పరిష్కారానికి లింగాల కృషి చేశారు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ప్రభుత్వాలు దారి మళ్లించడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కోసం దళిత గిరిజన సంఘాలతో కలిసి లింగాల ఉద్యమాలు నిర్వహించారు 2008లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు దఫాలుగా అంబేద్కర్ చైతన్య యాత్ర అంబేద్కర్ చైతన్య బాట నిర్వహించిన లింగాల రవికుమార్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఇతర పేద వర్గాలలో చైతన్యాన్ని కలిగిస్తూ వారి సమస్యల పరిష్కారానికి అభివృద్ధికి వేలాది కిలోమీటర్లు యాత్ర నిర్వహించారు ఈ చైతన్య యాత్రలో తాగునీటి సమస్య దళిత గిరిజనులపై దాడులు హత్యాచారాలు కుల వివక్షత నిర్మూలన దళితవాడలో స్మశాన వాటికల ఏర్పాటుకు రవికుమార్ కృషి చేశారు గ్రామీణ పట్టణ ప్రాంతాలలో విద్యార్థులు యువత పేద వర్గాలు ఎదుర్కొ ంటున్న పలు సమస్యలను అంబేద్కర్ చైతన్య యాత్రలో గుర్తించి నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డిని పలుమార్లు కలిసి సమస్యలను నివేదించి సంబంధిత అధికా రుల ద్వారా సమస్యల పరిషా ్కరానికి లింగాల రవికుమార్ కృషి చేశారు ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి రవికుమార్ నిరంతరం కృషి చేయడం తన దినచర్యలో ఒక భాగం ఎంతోమంది ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు తమకు జరుగుతున్న వివక్షత అన్యాయాలపై లింగాల పోరాడేవారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రౌండ్ టేబుల్ సమావేశాలు తెలంగాణ బహుజన బేరి కార్యక్రమాలు నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లింగాల రవికుమార్ శ్రీకృష్ణ కమిటీకి నివేదిక అందజేయడం జరిగింది పలు రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలతో కలిసి లింగాల రవికుమార్ తెలంగాణ ఉద్యమాలలో పాల్గొన్నారు సామాజిక సేవా కార్యక్రమాలలో కూడా నేను సైతం అంటూ 1999 వ సంవత్సరం నుండి గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ప్రముఖ వైద్యులతో ఉచిత వైద్య శిబిరాలు రక్తదాన శిబిరాలు వేసవిలో చలివేంద్రాలు ప్రభుత్వ ఆసుపత్రులలో పాలు పండ్లు పంపిణీ పేదలకు వృద్ధులకు వస్త్రాలు చెద్దర్లు పంపిణీ చేశారు కరోనా లాక్డౌన్ సమయంలో పేదలకు నిత్యవసర వస్తువులు కూరగాయలు పంపిణీ చేస్తూ అన్నదాన కార్యక్రమాలను రవికుమార్ చేపట్టారు బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షులు లింగాల రవికుమార్ చేపట్టిన కార్యక్రమాలలో ముఖ్యమంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ప్రజా ప్రతినిధులు అధికారులు రాజకీయ పార్టీల నేతలు అన్ని కుల సంఘాలు ప్రజా సంఘాలు ఉద్యోగ సంఘాలు పాల్గొనడం లింగాల రవికుమార్ ను అభినందించడం రవికుమార్ ప్రత్యేకత అన్ని వర్గాలలో అందరివాడిగా గుర్తింపు తెచ్చుకున్న లింగాల రవికుమార్ సామాజిక ఉద్యమాలలో సేవలో తనదైన ముద్రను వేసుకున్నారు లింగాల రవికుమార్ కు నేటికీ సొంత ఇల్లు కూడా లేకపోవడం అతని నిస్వార్థ ప్రజా సేవకు నిదర్శనం నీతివంతమైన రాజకీయాలకు ఆదర్శ భావాలకు మహనీయులు ఆశయ సాధనలో నేటి తరానికి లింగాల రవికుమార్ స్ఫూర్తి అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు అలాంటి నాయకుడికి అండగా నిలబడడం మనందరి సామాజిక బాధ్యత.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం , (సూర్య బ్యూరో):**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువజన నాయకులు నల్లమోతు రవికుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన ఖమ్మం లోని కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాయల నాగేశ్వరావు , బాలసాని లక్ష్మీనారాయణ ,అబ్దుల్ రషీద్ ,పోట్ల వీరేందర్ ,చావా నారాయణరావు గారు,కమతం రామకృష్ణ ,పుచ్చకాయల వీరభద్రం , గజ్జలి వెంకన్న, బమ్మిడి శ్రీనివాసరావు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఎండ తీవ్రత దృష్ట్యా వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలి

## –జిల్లా కలెక్టర్ విపి గౌతమ్




**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో వడదెబ్బ నుండి రక్షణ సూచనలపై రూపొందించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల మధ్యలో అత్యవసరం అయితే తప్ప ఎండలో తిరగవద్దని, అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆశ, ఎ.ఎన్. ఎం. ల వద్ద, అంగన్ వాడీలలో ఓ.అర్.ఎస్. ద్రావణం అందుబాటులో ఉంచినట్లు, పి.హెచ్.సి. ల యందు ఓ.ఆర్.ఎస్. ద్రావణం, ఐ.వి. ఫ్లూయిడ్స్ అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. చిన్నారులు, వయోవృద్దులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతిరోజు సరిపడ త్రాగునీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు, టోపిని, సన్నని లేత రంగు కాటన్ వస్త్రాలను ధరించాలని, ద్విచక్ర వాహానాలపై సుదూర ప్రయాణాలు చేయకూడదని, సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటితో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడుకోవచ్చన్నారు. వేడి ఎక్కువగా ఉండే సమయంలో వంట చేయడం మానుకోవాలనీ, వంట ప్రదేశాన్ని తగినంతగా గాలి, వెలుతురు ఆడడానికి తలుపులు, కిటికీలను తెరవాలని, ఆల్కహాల్, టీ, కాఫీ, కార్బోనేటెడ్ శీతల పానీయాలు, పెద్ద మొత్తంలో చక్కెరతో కూడిన పానీయాలను నివారించాలని, ఇవి వాస్తవానికి ఎక్కువ శరీర ద్రవాన్ని కోల్పోవడానికి లేదా కడుపు నొప్పికి దారి తీయవచ్చని అన్నారు. అధిక మాంసకృత్తులు కలిగిన ఆహారాన్ని , నిల్వ ఆహారాన్ని తినవద్దని, నిలిపి ఉంచిన వాహనంలో పిల్లలను లేదా పెంపుడు జంతువులను వదిలివేయవద్దని, వాహనం లోపల ఉష్ణోగ్రత పెరిగి ప్రమాదకరంగా మారవచ్చని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో వడదెబ్బ నుండి రక్షణ సూచనలతో ఉన్న ఇట్టి పోస్టర్లు ప్రదర్శించాలని, బస్సు డ్రైవర్లకు, కండక్టర్లకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. అధిక చమట, దాహం, బలహీనత, తల తిప్పడం, కండరాలు పట్టేయడం వంటి లక్షణాలు వున్నచో వడదెబ్బగా భావించి సమీప ఆరోగ్య కేంద్రం తీసుకెళ్ళడం లేదా 108కు ఫోన్ చేయాలని కోరారు. అదే విధంగా వీరికి సహాయం అందువరకు చల్లని ప్రదేశానికి తరలించాలని, చల్లని నీటితో శరీరాన్ని తుడవాలనీ, వీలైనంత గాలి తగిలే విధంగా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, టీఎస్ ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం పవిత్ర, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సైదులు, ఎస్డీపివో నీలోహన, అధికారులు ఉన్నారు.

# గంటల తరబడి వృథాగా పోతున్న త్రాగునీరు



**తిరుమలాయ పాలెం, సూర్య మేజర్ న్యూస్:–**
బిందెడు నీళ్ళు కోసం ఎంతో దూరం వెళ్ళి తెచ్చుకునే ఎండాకాలం.. అయితే తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డ గ్రామంలో తాగు నీటి వృథాను అరికట్టడంలో అధికారులునిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారు వారి నిర్లక్ష్యం కారణంగా ప్రతిరోజు సుమారు మూడు , నాలుగు గంటలపాటు తాగునీరు నీరు వృధాగా పోతున్నాయి. ఎర్రగడ్డ గ్రామంలో మంచినీటి వసతి కోసం ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ పైపు నుంచి నీరు వృధాగా పోతుంది. కానీ దీని గురించి ఏ ఒక్క అధికారి , ప్రజాప్రతినిధులు సైతం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిత్యం ఇలా తాగు నీరు వృధాగా పోతున్న పంచాయతీ కార్యదర్శి గాని పంచాయతీ సిబ్బంది గాని చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు తెలుపుతున్నారు. ఎర్రగడ్డ గ్రామపంచాయతీ సిబ్బంది ఇలా వ్యవహరించటంపై గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత మండల తహసిల్దార్ చొరవ తీసుకొని తాగునీరు వృధా కాకుండా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు

# మంత్రి తుమ్మల పై హత్యాయత్నం కుట్ర చేసిన వారిని అరెస్టు చేయాలి



**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
నగరం లోని 5వ డివిజన్లో తుమ్మల నాగేశ్వరావుమీద హత్యయత్నం కుట్రను గురించి ఖండిస్తూ కారొ్పరేటర్ పల్లెబోయిన భారతి చంద్రం ఏలూరి శ్రీనివాస్ ఎల్లంపల్లి హనుమాతరావు, తమ్మినేని వెంకటేశ్వర్లు , తోట సైదులు, బంధు వెంకటేశ్వర్లు, కొంటెముక్కల విజయ్, ధానయ్య, బొందిలి నాగేంద్ర సింగ్, చల్లా రామకృష్ణ, రామారావు, కొబ్బరినూనె రాజు, బుట్టి సురేష్, ఆళ్ళ రాము, ఆకారపు కృష్ణవేణి దేరంగుల రాము, చల్లా శివ జక్కుల అశోక్ షరీఫ్ డివిజన్ నాయకులు విలేకరుల సమావేశం లో ఖండించారు.నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# ఎన్నికల ఖర్చులు పకడ్బందీగా చేపట్టాలి

## –ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాద్ కృష్ణ స్వామి శంకర్ నంద్ మిశ్రా






**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
వ్యయ ఖర్చుల లెక్కలు పకడ్బందీగా చేపట్టాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణస్వామి, శంకర నంద్ మిశ్రాలు అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ బృందాలకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో వ్యయ పరిశీలకులు పాల్గొని, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల్లో ధన, మద్యం, ప్రలోభాల నియంత్రణ కు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. లోకసభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థికి రూ. 95 లక్షల ఖర్చు పరిమితి ఉందన్నారు. అభ్యర్థి నామినేషన్ వేసినప్పటి నుండి ఖర్చు అభ్యర్థి ఖాతాలో చూపాలన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, రేడియో, సోషల్ మీడియా తదితర మాధ్యమాల్లో ప్రచార ఖర్చంతా పరిగణలోకి తీసుకోవాలన్నారు. ర్యాలీలు, సభలు, వాహనాల ద్వారా ప్రచారంపై నిఘాపెట్టాలన్నారు. ప్రచారానికి, వివిధ అనుమతులకు అయిన ఖర్చు అభ్యర్థికి తెలియజేయాలని, ఖర్చు రిజిస్టర్లు అభ్యర్థులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని, అభ్యర్థుల ఖర్చుకు సంబంధించి షాడో రిజిస్టర్లు నిర్వహించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లమోతు రవిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**కామేపల్లి,సూర్య మేజర్ న్యూస్**
ఇటీవల గాయపడిన కాంగ్రెస్ నాయకుడు నల్లమోతు రవి ని కిమ్స్ హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించిన పిసిసి జనరల్ సెక్రెటరీ శ్రీ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి గారు కామేపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీ గింజల నరసింహారెడ్డి గారు ఎంపిటిసిలు నల్లమోతు లక్ష్మయ్యగారు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డిగారు వినోద్ పాల్గొన్నారు

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
మధిర పట్టణంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను మంగళవారం పట్టుకున్నట్లు టౌన్ ఎస్ఐ సంధ్య తెలిపారు. పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, ఎలాంటి అనుమతులు లేకపోవడంతో ట్రాక్టర్ ను అదుపులోనికి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్సై సంధ్య హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరిన 16 వ డివిజన్ బి.ఆర్.ఎస్ కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు



**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
దంసలాపురం 16వ డివిజన్ కు చెందిన బి.ఆర్.ఎస్ కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఖమ్మం తుమ్మల క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన16 డివిజన్ కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు కు పార్టీలోకి కండవా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పువ్వాల్ల దుర్గాప్రసాద్ మందడపు బ్రహ్మ రెడ్డి, మందడపు మనోహర్ , మలిది జగన్,పోట్ల వీరేందర్,చావా నారాయణరావు, కొప్పెర ఉపేందర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

# జూనియర్ న్యాయవాదులు అనునిత్యం అధ్యయనం చేయాలి
## -సీనియర్ సివిల్ జడ్జి అరుణ కుమారి



**సత్తుపల్లి, సూర్య టౌన్ న్యూస్**

నూతనంగా న్యాయవాద వృత్తిలోకి వచ్చిన జూనియర్ న్యాయవాదులు అనునిత్యం కేసుల తీర్పులను అధ్యయనం చేయాలని సత్తుపల్లి సీనియర్ సివిల్ జడ్జ్ అరుణ పిలుపునిచ్చారు. స్థానిక కళాభారతి భవనం లో ఐఏఎల్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఇమావలి అధ్యక్షతన జరిగిన స్టడీ సర్కిల్ కు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆమె మాట్లాడుతూ ఒక వ్యక్తి ప్రాణాన్ని కాపాడటానికి న్యాయవాద వృత్తి ఎంతో తోడ్పడుతుందన్నారు . తెలంగాణ బార్ అసోసియేషన్ సభ్యులు దుస్సా జనార్ధన్ మాట్లాడుతూ నూతనంగా వచ్చిన చట్టాలను అధ్యయనం చేయాల్సిన అవసరం జూనియర్ న్యాయవాదుల మీద ఉందన్నారు. ఖమ్మం జిల్లా చీఫ్ లీగల్ ఎయిడ్ మామిడి హనుమంతరావు మాట్లాడుతూ ఐపీసీలో బ్రిటిష్ కాలం నాటి 22 సెక్షన్లను తొలగించారన్నారు. సిఆర్పిసి లో 17 సెక్షన్లను తొలగించడంతోపాటు ఆరు సెక్షనలను కలిపారని ఆయన వివరించారు. నూతనంగా ప్రవేశపెట్టిన న్యాయ సంహిత చట్టాలలో ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ గురించి ప్రముఖంగా ప్రస్తావించారని ఆయన తెలియజేశారు. అప్పటి చట్టాలు రాసినప్పుడు డిజిటల్ రంగంలో అంత అభివృద్ధి జరిగలేదని, ఇప్పుడు జరిగిన డిజిటల్ రంగా అభివృద్ధినీ తోడ్పాటు చేసుకొని ఈ చట్టాల్లో పొందుపరిచింది అన్నారు. సమస్యతో మళ్లీ కథ మొదటికే వస్తుందన్నారు. రాజా ద్రోహం పేరు తొలగించి దేశద్రోహం గా మార్చిందన్నారు.వరంగల్ ఆదర్శ లా కళాశాల అధ్యాపకులు పి తేజ రెడ్డి కుటుంబ చట్టాల గురించి ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ లతీఫ్,ఒరుగంటి శేషగిరిరావు,ఉపాధ్యక్షులు కే ఉమామహేశ్వరరావు,టి అరుణ, కోశాధికారి శరత్ బాబు ,సత్తుపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆడమ్స్, సీనియర్ న్యాయవాదులు ఎస్ లక్ష్మణరావు , కే వెంకటేశ్వరరావు,ఎం అజయ్ కుమార్,సిహెచ్ కృష్ణ ప్రసాద్,ఎస్ కే బుజ్జి సాహెబ్, కే విజయ్ కుమార్ ,సిహెచ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మనోహర్ కుటుంబాన్ని పరామర్శ



**పెనుబల్లి, సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలం యడ్ల బంజర్ గ్రామానికి చెందిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి మనోహర్ నాయుడు అనారోగ్యంతో హైదరాబాద్ హాస్పిటల్ లో అత్యవసర చికిత్స పొందు తున్నాడు. విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగామయి దయానంద్ యడ్ల బంజర్ లోని వారి నివాసంలో మనోహర్ కుటుంబ సభ్యులను కలుసుకుని పెద్దలు రామిశెట్టి సాంబశివరావుని పరామర్శించి, వారి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. మనోహర్ నాయుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండలం, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్కూటీని టీ కొట్టిన బైకిస్ట్
### - ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు



**పెనుబల్లి, సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలకేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పెనుబల్లి మండలం వియ్యం బంజర్ ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా యూటర్న్ తీసుకుంటున్న స్కూటీని ఎర్రగుంట వైపు నుండి విఎం బంజర్ వస్తున్న బైక్ ఢీ కొట్టడంతో తిరువూరు రాజు పేట చెందిన షేక్ హాజీ అనే వృద్ధుడికి కాలు విరిగి తీవ్ర గాయాలు అయ్యాయి. వియం బంజర్ పోలీసులు స్థానికులు సహాయంతో హుటాహుటిన పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## రేయింబవళ్ళు వెలుగుతున్న వీధిలైట్లు



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-**

ముదిగొండ పోలీస్ స్టేషన్ ఎదురుగా స్తంభానికి రాత్రి పగలు వీధిలైట్లు వెలుగు తూనే ఉన్నాయి. ఇలా వెలగడం వల్ల కరెంటు వృధాతో పాటు ఎల్ఈడి బల్బుల సామర్థ్యం తగ్గుతుందని. మండల ప్రజలు అంటున్నారు. అయితే సాయంత్రం వేళలో ఆఫ్ చేసి, ఉదయం లైట్లు వేయాల్సిన సంబంధిత సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో వీధిలైట్లు 24 గంటలు వెలుగుతూనే ఉంటాయి. ఇకనైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు

**-మధిరలో ఘనంగా చంద్రబాబు 74వ జన్మదిన వేడుకలు**

**-పట్టణ టిడిపి అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చేకూర శేఖర్ బాబు**







**మధిర, సూర్యా మేజర్ న్యూస్:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు 74వ జన్మదినం వేడుకలను శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చేకూర శేఖర్ బాబు, టిడిపి నాయకులు కలిసి ఘనంగా నిర్వహించి, టిడిపి అధినేత చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం లక్ష్మీపద్మావతి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఆనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఒక్క గొప్ప విజన్ తో టెక్నాలజీ పరంగా హైటెక్ సిటీ, సైబరాబాద్ వంటివి నిర్మించి నిరుద్యోగులకు అనేక ఉద్యోగ అవకాశాలు కల్పించాడని కొనియాడారు. చంద్రబాబు హయాంలో జరిగిన అభివృద్ధిని నేటికి రాష్ట్రంలో ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని కొనియాడారు, చంద్రబాబు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండి,ప్రజలకు మరింత సేవ చేయాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నాన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు వంగాల రామకోటి,రాష్ట్ర మహిళా నాయకురాలు మేడేపల్లి రాణి,మండల అధ్యక్షుడు మార్నీడి.పుల్లారావు కౌన్సిలర్లు వంకాయలపాటి వెంకటనాగేశ్వరరావు,వీరమాచినేని నాగసులోచన పట్టణ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు పరిమి బెంజిమెన్,తెలుగుయువత యలమంచలి శివ ఐ.టి.డి.పి అనుమ్మోలు సతీష్,మండల నాయకులు ధేవభక్తుని వెంకట్, మాదలనర్సింహారావుపట్టణ నాయకులు గద్దం రమేష్ వేల్పుల కొండ మైనీడి జగన్ కర్నాటి వీరభద్రరావు,దుగ్గినేని రాజశేఖర్ ప్రత్తిపాటి కృష్ణారావు చావా అప్పారావు,గద్దల ప్రకాశరావు చేకూరి రవి వాసిరెడ్డి నాగేశ్వరరావు చావా జివాజీ చెన్నం స్వామి చావా రాము వనమా సత్యం వట్టికొండ మోహనరావు,మేడా.వెంకటేశ్వరావు కోనేరు రాణి వినుకొండ కృష్ణమూర్తి అంగడాల గోపి పార్వతి నిడమానూరి శాయ్ పాల్గొన్నారు

**ఘనంగా టి.డి.పి అధినేత "జన్మదిన వేడుకలు":-**

మధిర నియోజకవర్గ కేంద్రంలో పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా.చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను నాయకులు,శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ముందుగా వెంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు జరిపిన తర్వాత నియోజకవర్గ కార్యాలయంలో కార్యక్రమం జరిపారు,పార్టీ కార్యాలయం వద్ద మల్లాది.హనుమంతరావు వితరణతో పార్టీ శ్రేణులకు భోజనాలు ఏర్పాటు చేశారు.

# వైరాలో మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**వైరా. సూర్య మేజర్ న్యూస్:-**

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.నియోజకవర్గ కన్వీనర్ చెరుకూరి చలపతిరావు పార్టీ నాయకులు జన్మదిన వేడుక సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ చెరుకూరు చలపతిరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ నేత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ లో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టటం ఖాయమని అన్నారు చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశారని అన్నారు పేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కూడా తెలుగుదేశం పార్టీ బలోపేతం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



కల్లూరు,సూర్య మేజర్ న్యూస్..... తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం కల్లూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కాకర్ల రంగారావు.సీనియర్ నాయకుడు జాస్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై గత ప్రభుత్వ హయాంలో జరిగిన కుట్ర కోణంపై విచారణ జరిపించి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బానోతు చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి పోట్రు శ్రీనివాసరావు,ఉపాధ్యక్షుడు జీనుకు మరియా దాసు, టిడిపి సీనియర్ నాయకులు వలసల వెంకటరామయ్య, కట్ల గోపాలరావు, దేవుళ్ళ ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు

## శవపేటిక బహుకరణ



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ మద్దులపల్లి ఉమ్మడి గ్రామపంచాయతీకి గుండా వెంకట్ రెడ్డి గారు వారిఅక్క బావ గార్ల పేరుపై శవపేటికలు 70 వేల రూపాయలు పెట్టి గ్రామ పంచాయతీకి డొనేట్ చేయటం జరిగింది మద్దులపల్లి లాల్య తండా గ్రామ రాజకీయ నాయకులు పాల్గొని బాక్స్ గుండా వెంకట్ రెడ్డి గారి కుటుంబాని అభినందిస్తూ గ్రామపంచాయతీకి రెండు గ్రామాల పెద్దల సమక్షంలో జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ బాదావత్ శ్రీనివాస్ సామ మోహన్ రెడ్డి కాట్రాల రాంబాబు ఎంపీటీసీ గబురు నాయక్ లాల్య తండా రామ్ చందర్ నాయక్ గోపిరెడ్డి ఆడప ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## దండా సీతమ్మ-గోపయ్య మెమోరియల్ ఆధ్వర్యంలో

**-గ్రామ ప్రజల దాహార్తి ని తీర్చేందుకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా**

**-తాజా మాజీ సర్పంచ్ పుల్లయ్య ఔదార్యం...!**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ మండలం లోని రాజేశ్వరపురం గ్రామ పంచాయతీ లో తాజా మాజీ సర్పంచ్ దండా పుల్లయ్య గ్రామ ప్రజల దాహార్తి ని తీర్చేందుకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నారు. ఇటీవల గ్రామస్తులు తాగునీటి కి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సమస్య ను గుర్తించిన తాజా మాజీ సర్పంచ్ దండా పుల్లయ్య ప్రజలకు తోడు గా నిలవాలని ఉచితంగా మంచినీటి సరఫరా చేయాలని నిర్ణయించుకున్నారు.తన తల్లిదండ్రులు దండా సీతమ్మ-గోపయ్య మెమోరియల్ ఆధ్వర్యంలో శనివారం ట్యాంకర్ల ద్వారా అన్ని వీధులకు మంచినీటిని సరఫరా చేస్తున్నారు.వేసవి లో రెండు నెలలు పాటు ప్రజల దాహార్తి ని తీర్చేందుకు నీటి సరఫరా చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.రోజుకు 6 నుంచి 7 ట్యాంకర్ల వాటర్ ను ప్రజలకు అందించనున్నట్లు పేర్కొన్నారు.గ్రామానికి అంతా సరఫరా చేసే విధంగా కార్యచరణ ను రూపొందించారు.తాజా మాజీ సర్పంచ్ దండా పుల్లయ్య ఔదార్యం ను గ్రామస్తులు అభినందించారు.

# ఆదర్శ పాఠశాల పనులలో వేగం పెంచాలి

**-ఎంపీడీఓ యం.యర్రయ్య**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ అమ్మ ఆదర్శ పాఠశాలలో జరిగే పనులలో వేగం పెంచాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య ఆదేశించారు.మండలం లోని కట్టుకాసారం,కొంగర, చెరువుమాధారం, రాజారాంపేట,ఆజయ్ తండా గ్రామాలలో శనివారం అమ్మ ఆదర్శ పాఠశాలలో అభివృద్ధి పనులను పరిశీలించారు.ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, గ్రామ సమాఖ్య లతో చర్చించారు.పనుల విషయంలో నిర్లక్ష్యం చేయకుండా శర వేగంగా పూర్తి చేయాలని సూచించారు.ప్రభుత్వ లక్ష్యం ను నెరవేర్చేందుకు సకాలంలో పనులు పూర్తి చేయాలన్నారు.పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు.అందుకు ఉపాధ్యాయులు,ఆదర్శ కమిటీలు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.పోలింగ్ కేంద్రాలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అన్నారు. . విద్యుత్,టాయిలెట్ లు మరమ్మతులు ఉంటే వెంటనే చేపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి విషయంలో నిర్లక్ష్యం చేయవద్దు

**-పని ప్రదేశాలలో కూలీలకు సౌకర్యాలు కల్పనలో జాప్యం వద్దు**

**-జిల్లా పరిషత్ సీఈవో ఎస్.వినోద్**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ జిల్లాలో ప్రజలకు తాగునీటి సరఫరా లో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని జిల్లా పరిషత్ సీఈవో ఎస్. వినోద్ ఆదేశించారు.నేలకొండపల్లిమండల పరిషత్ కార్యాలయం లో శనివారం అధికారుల తో సమీక్ష సమావేశం ను నిర్వహించారు.తాగునీటి, ఈజీఎస్ పనుల గురించి చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో ప్రజలకు తాగునీటిని అందించే విషయంలో అప్రమతంగా ఉండాలని అన్నారు.వనరులు,నీటి లభ్యత ను బట్టి ప్రజలకు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు ఇబ్బంది కలిగే చోట వెంటనే బోర్లు, బావులు,ఇతర వనరులను అవసరమైతే అద్దె కు కూడ తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.అందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం పనుల వద్ద కూలీలకు వసతుల కల్పనలో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఉదయం 6:30 గంటల లోపే కూలీలు పని ప్రదేశాలకు వచ్చేలా చైతన్యం చేయాలని సూచించారు.నీడ,తాగునీటి సరఫరా విషయం జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా కూలీల సంఖ్యను మరింత పెంచేలా వారిలో అవగాహన కల్పించాలని అన్నారు. ఎండ దెబ్బకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి కరపత్రాల ద్వారా ప్రచారం చేయాలని అన్నారు. వారికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందించాలని అన్నారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి ఎంపీడీవో. ఎం.ఎర్రయ్య,మండల పంచాయతీ అధికారి.సిహెచ్.శివ, ఈజీఎస్ ఏపీవో.ఆర్.సునీత,ఈసీ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.


# గోవింద్రాల వాసికి విద్యా విభాగంలో డాక్టరేట్



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ ఉస్మానియా యూనివర్సిటీ విద్యా విభాగ పరిశోధకుడు, గిరిజన గురుకుల సొసైటీ పరిధిలోని మహబూబాబాద్ జిల్లా దామరవంచ గురుకులంలో టీజీటి మాథ్స్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న హట్కర్ బాలాజీ కి ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ .ఎమ్ రాములు విద్యా విభాగంలో శుక్రవారం డాక్టరేట్ ప్రకటించారు.” ఏ కంపరేటివ్ స్టడీ అమాంగ్ ట్రైబల్ అండ్ నాన్ ట్రైబల్ హైయర్ సెకండరీ స్టూడెంట్స్ ఇన్ దెయిర్ కెరిర్ అవర్నేస్ అండ్ అకాడమిక్ మోటివేషన్ అనే అంశం మీద ఉస్మానియా యూనివర్సిటీ విద్యా విభాగ ప్రొఫెసర్ డి. బలరాములు పర్యవేక్షణలో సిద్ధాంత పరిశోధన పూర్తిచేశారు.ఖమ్మం జిల్లా, కామేపల్లిమండలం గోవిందరాల గ్రామానికి చెందిన హట్కర్ బాలాజీ 2018 సం.వరకు ప్రసిద్ధి గాంచిన భద్రాది కొత్తగూడెం జిల్లాలోని గిరిజన ఉపాధ్యాయ విద్యా కళాశాల బీఈడీ భద్రాచలంలో మాథ్స్ పెడగాజీ లో అధ్యాపకుడిగా సేవలు అందించి మంచి పేరు సంపాదించారు.అనంతరం 2018లో గురుకుల నియామక పరీక్షల్లో టీజీటి మాథ్స్ లో ఉద్యోగం రావడంతో వెళ్ళిపోయారు. ఓవైపు ఉద్యోగం చేస్తూనే 2019 సంవత్సరంలో మైసూర్ లోని రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ మైసూర్ లో గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ అనే అంశం పైన పరిశోధన చేసి పూర్తి చేయడం జరిగింది. దానితోపాటు గిరిజన గురుకులాల నాటి కార్యదర్శి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, డిప్యూటీ సెక్రటరీ ప్రస్తుత టి ఎస్ పి ఎస్ సి డాక్టర్ నవీన్ నికోలాస్ లా ఆదేశాల మేరకు పూర్తి చేయడం జరిగింది. దీంతో గిరిజన గురుకులాల సొసైటీ ఆధ్వర్యంలో స్టడీ చేసి డాక్టరేట్ పట్టాను పొందినందుకు బాలాజీ కి గిరిజన గురుకుల సొసైటీ ఉద్యోగులు అభినందించారు. గిరిజన గురుకులంలోనే విద్యాభ్యాసం చేసి గిరిజన గురుకులంలోనే ఉద్యోగం రావడంతో పాటు గిరిజన గురుకులంలోనే ఉద్యోగం చేస్తూ డాక్టర్ పట్టాను పొందడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని బాలాజీ తెలిపారు. గిరిజన విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తయారుచేయడమే నా లక్ష్యం అని,వాళ్లకు నా సేవలను వినియోగిస్తాను అని ఈ సందర్భంలో తన ఆలోచనను పంచుకున్నారు.విద్యా విభాగంలో పీహెచ్డీ పూర్తి చేసేందుకు సహకరించిన మెంటర్ ప్రొఫెసర్ డి. బలరాములు గారికి, ఉస్మానియా యూనివర్సిటీ విద్యా విభాగ ఆచార్యులకు,గురువులకు, తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు, దామరవంచ గురుకుల కళాశాల పాఠశాల ఉపాధ్యాయ బృందానికి డా. హట్కర్ బాలాజీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉపాధ్యాయ వృత్తి నన్ను ఎంతగానో సంతృప్తినిచ్చింది

- విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే అవకాశం రావడం నా అదృష్టం
- తోటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సహకారం మరువలేనిది
- గద్దె మంజుశ్రీ జీవశాస్త్ర బోధన ఉపాధ్యాయురాలు





చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) – ఉపాధ్యాయుని వృత్తి నన్ను ఎంతగానో సంతృప్తినిచ్చిందని చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర బోధన ఉపాధ్యాయురాలు గద్దె మంజుశ్రీ అన్నారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గద్దె మంజుశ్రీ పదవీ విరమణ కార్యక్రమాన్ని సహచర ఉపాధ్యాయులు అందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత 38 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చడంలో ఆమె పాత్ర అమోఘం అన్నారు. జీవ శాస్త్ర బోధన అంటే ప్రతి జీవిలోని భావాన్ని సున్నితంగా స్పృశించడమే అని నమ్మిన మంజుశ్రీ అందరి పట్ల ప్రేమతత్వాన్ని కలిగి ఉండేవారన్నారు. చిన్న, పెద్ద, అనే తేడా లేకుండా అందరిని అమ్మ అని వారు పిలిచే ఆ పిలుపు అమృతంతో నిండినదిగా మధురంగా ఉండేదని తోటి ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, సైతం తెలియపరుస్తున్నారు. ఏది ఏమైనా నేడు పదవి విరమణ పొందుతున్న వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా మంజుశ్రీ మాట్లాడుతూ తనకు చిన్నప్పటి నుంచి ఉపాధ్యాయురాలు కావాలనే సంకల్పంతో చదువుపై ఆసక్తి పెంచుకున్నానని, తన తండ్రి నాగేంద్రం మధుసూదన వరప్రసాద్ కూడా ఉపాధ్యాయుడు కావడంతో తన కల నెరవేరిందన్నారు. అలాగే తన భర్త వెంకట రామారావు, ప్రోత్సాహంతో మొదటి ప్రయాణం 1986లో ఏన్కూర్ మండలంలోని భగవాన్ నాయక్ తండాలో రూ 398 ల వేతనంతో తొలి ఉపాధ్యాయురాలిగా నియామకాన్ని పొందానని, అక్కడి నుండి బదిలీలో భాగంగా పాల్వంచ మండలంలోని బొల్లోరిగూడెం, రావడం జరిగిందన్నారు. 1988లో స్పెషల్ టీచర్ నుండి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయినిగా పదోన్నతి పొందడం జరిగిందన్నారు. అనంతరం బదిలీల్లో భాగంగా జూలూరుపాడు మండలంలోని వెంగన్నపాలెం, కొమ్ముగూడెం, బేతాళపాడు, కొత్తగూడెం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హేమచంద్రపురం, పనిచేయడం జరిగిందన్నారు. 2013 న చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర సహోపాధ్యాయురాలిగా బాధ్యతలు స్వీకరించి 11 సంవత్సరాల పాటు ఇక్కడే పనిచేయడం జరిగిందన్నారు. ఇక్కడ పనిచేస్తున్న సమయంలో తోటి సహ ఉద్యోగులు నన్ను ఎంతగానో ఆదరించారు. ఇలా 38 సంవత్సరాలుగా తన ఉపాధ్యాయ వృత్తిని కొనసాగించడం జరిగిందన్నారు. నేడు పదవి విరమణ పొందుతున్నందుకు ఒకందుకు బాధగా ఉందన్నారు. ఉపాధ్యాయులతో పాటు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు సైతం తనను ఎంతగానో ఆదరించారన్నారు. అలాగే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు కూడా ఎప్పటికప్పుడు పాఠశాల పట్ల సలహాలు సూచనలు ఇస్తూ తనను ముందుకు నడిపించడం జరిగిందన్నారు. అందరి ఆప్యాయత అనురాగాలు ఎప్పటికీ మర్చిపోలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఖర్చులు విధిగా నమోదు చేయాలి

-వ్యయ పరిశీలకులు శంకర్ నంద మిశ్రా.



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు నామినేషన్ చేసిన నాటి నుండి పోలింగ్ జరిగే వరకు ప్రతి రూపాయి ఖర్చును వ్యయ పరిశీలకుల బృందాలు నమోదు చేయాలని వ్యయ పరిశీలకులు శంకర్ నంద మిశ్రా. సూచించారు.శనివారం జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తో వ్యయ పరిశీలకులు శంకర్ నంద మిశ్రా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅన్ని బృందాలు సమన్వయంతో పని చేయాలన్నారు. డబ్బు మద్యం ప్రలోభాలకు లొంగకుండా ప్రజలను చైతన్యపరచాలన్నారు. బ్యాంకు ఖాతాలను, డిజిటల్ లావాదేవీలను తనిఖీ చేయాలన్నారు. ర్యాలీలు సమావేశాలు జరిగినప్పుడు ఎన్నికల సంఘం నిర్ణయించిన ధర ప్రకారము ఖర్చు నమోదు చేయాలని సూచించారు.
–

# ఏరియా లోని పలు సమస్యలను పరిష్కరించాలి

-ఏరియా జి.ఎం ను కలిసిన వైస్ ప్రెసిడెంట్ రజాక్



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం ఏరియా ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ జనరల్ మేనేజర్ షాలెం రాజు ని శనివారం కలిసి కొత్తగూడెం ఏరియాలోని పలు సమస్యలపై కలిసి చర్చించడం జరిగింది. అందులో ముఖ్యంగా సత్తుపల్లి సింగరేణి పి.వి.ఎన్ కాలనీ ఉద్యోగుల హెచ్.ఆర్.ఏ రికవరీ విషయంపై క్వార్టర్స్ 352 కన్స్ట్రక్షన్ పూర్తి కాకముందే ఉద్యోగులకు అలాట్మెంట్ చేయడం జరిగింది. క్వార్టర్స్ కౌన్సిలింగ్ తేదీని పరిగణలోకి తీసుకుని కంపెనీ ఉద్యోగులకు అలాట్మెంట్ లెటర్ ఇవ్వడం జరిగింది. ఉద్యోగులు క్వార్టర్స్ కన్స్ట్రక్షన్ పూర్తయిన తర్వాతనే క్వార్టర్స్ లోకి వెళ్లడం జరిగిందని జిఎం కి వైస్ ప్రెసిడెంట్ రజాక్ తెలియజేశారు.అదేవిధంగా జీకే ఓసి పర్మిషన్ త్వరగా వచ్చే విధంగా చూడాలనిఉద్యోగుల పలు సమస్యలపై చర్చించారు. జి.ఎం సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత తొందరగా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శులు గోపి కుమార్ , సాగర్, మోహన్ రెడ్డి, సత్తార్ , విప్లవ రెడ్డి,పోశం శ్రీనివాస్ , కలువల శ్రీనివాస్ , సత్యనారాయణ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సిఐ ఇంద్రసేనారెడ్డి

చంద్రుగొండ,సూర్య(మేజర్న్యూస్) – చంద్రుగొండ మండలంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను శనివారం జూలూరుపాడు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ఏ ఇంద్రసేనారెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. మండల పరిధిలోని పోకలగూడెం, బెండలపాడు, గుర్రాయిగూడెం, చంద్రుగొండ, లోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్టిలో పెట్టుకొని పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వసతులను పరిశీలించడం జరిగిందన్నారు. ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అసాంఘిక, చట్ట వ్యతిరేక, కార్యక్రమాలకు పాల్పడే వారిని ముందుగానే గుర్తించి వారిని అదుపులో తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామస్తులు సైతం ఎన్నికలు ప్రశాంతత వాతావరణంలో జరిగేలా పోలీస్ వారికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్ స్పెక్టర్ మాచినేని రవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# కొనసాగుతున్న అంకమ్మ తల్లి తిరునాళ్ల..

-ఘనంగా జల బిందెల కార్యక్రమం...

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ శ్రీ అంకమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవం ఆలయ అభివృద్ధి ప్రదాత మారగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైభవంగా కొనసాగుతున్నాయి. తిరునాళ్ల భాగంగా మూడవరోజు శనివారం నాడు కొలబియ్యం, జల బిందెలు, గ్రామ బండి, పూలకప్పెర, గ్రామసేవా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం జల బిందెల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, యువత ఉత్సాహంగా పాల్గొని గ్రామ వీధుల్లో తిరుగుతూ అమ్మవారి ఆలయం వద్దకు చేరుకొని ఆలయం చుట్టూ ప్రదర్శన చేసి జలబిందులను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలతో తులతూగాలని, అష్టైశ్వర్యాలు కలిసి రావాలని సంకల్పంతో జల బిందెల కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. పూల కప్పెర కార్యక్రమం రాత్రి నిర్వహిస్తామని గ్రామంలో రాజన్న డోలు బృందంతో గ్రామ సేవ ఏర్పాటు చేశారన్నారు. తిరునాళ్లలో భాగంగా ప్రతిరోజు సాయంత్రం సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు ఆలయ కమిటీ ఏర్పాటు చేశారు.

# భద్రాచలంలో ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 74వ పుట్టినరోజు వేడుకలు భద్రాచలం కూనవరం రోడ్డులో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ కేక్ కట్ చేసి, బాణ సంచా పేల్చి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుఇతర దేశాలకి పరిచయం చేసి, దేశంలోనే నెంబర్ వన్ స్థాయికి ఆంధ్రప్రదేశ్ ని తీసుకెళ్లిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి కాబోయే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులతో ఆయు ఆరోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొడాలి శ్రీనివాస్, షేక్ అజీమ్, కంబంపాటి సురేష్ కుమార్, కుంచాల రాజారాం, దుక్కిపాటి ప్రకాష్ రావు, పోటు నరసింహారావు, పసుపులేటి రాంబాబు,నర్రా రాము, సురేష్, బత్తుల శ్రీనివాస్, గొర్ల రామకృష్ణ, బత్తుల శ్రీనివాస్, ఏలూరు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోసపోయిన ప్రజలు కాంగ్రెస్ కి ఓటు వేశారు....ఎంపీ వద్దిరాజ్

**-ఆరుగ్యారంటీ పథకాలపై ప్రజల్లో అసంతృప్తి...పువ్వాడా**

**-నాలుగునెలలో ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి..నామ**



**కొణిజర్ల,సూర్య మేజర్ న్యూస్...**

అధికారం కోసం ప్రజలకు అనేక మోసపూరిత వాగ్దానాల కు మోసపోయిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి ఓట్లు వేశారు తప్ప ఆపార్టీ పై అభిమానం లేదని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.బి ఆర్ ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ.నాగేశ్వరావుగెలుపు కోసం ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని వైరా మిట్టపల్లి గార్డెన్ లో మాజీ ఎం ఎల్ ఏ మదన్ లాల్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా వద్దిరాజు మాట్లాడుతూ...గత ప్రభుత్వంలో కళ్యాణ లక్ష్మీ పథకంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఇచ్చిన లక్ష తోపాటు తులం బంగారం కాంగ్రెస్ పార్టీ అదనంగా ఇస్తుందని ఆశతో ప్రజలు మోసపోయారని,అంతే కాక రైతు బంధు ఎకరానికి వచ్చే 10 వేలు ఎటుపోవని కాంగ్రెస్ వస్తే ఎకరానికి 15 వస్తున్నాయని,ఇంధరిమ్మ ఇండ్లు వస్తాయని నమ్మిన ప్రజలు కాంగ్రెస్ కి ఓట్లు వేశారని మోసపూరిత కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేయారని అన్నారు.కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ లో అనేక పథకాలు పెట్టి అభివృద్ధి చేసిన విషయాన్ని గుర్తు చేశారు.రైతుకు 2 లక్షల ఋణమాపి గత సమత్సరం డిసెంబర్ లో ఇస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి మాట మార్చి ఆగస్టు లోమాపి చేస్తానని చెప్పిన కాంగ్రెస్ వైఫల్యాన్ని ప్రచారం చేస్తూ బుద్ధి చెప్పాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.బిజెపి ప్రభుత్వంతో పెట్టిన రైతు వ్యతిరేక చట్టాలపై కాంగ్రెస్ ఎంపీలు పట్టించుకోలేదని కేవలం బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీల మాత్రమే కేంద్రప్రభుత్వంపై కొట్లాడి సస్పెన్ అయ్యమని గుర్తు చేశారు.మాజీ మంత్రి పువ్వడా.అజయ్ కుమార్,జిల్లా పార్టీ అధ్యక్షులు,ఎం ఎల్ సి తాత.మధు వారు మాట్లాడుతూ...మే 13న జరిగే ఎన్నికల్లో మండలం నుండి మెజార్టీ ఓట్లు వేయాలని కోరారు.గత ఎన్నికల్లో మండలంలో వచ్చిన 5400 ఓట్లు మెజార్టీ ఓట్లును మి%శీ%చాలని కోరారు.నేటి నుండి బూత్ లెవల్ నాయకత్వం ప్రతి వంద మందికి ఒక్కరు చొప్పున కష్టపడి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రచారం చేయాలని కార్యకర్తలను కోరారు.పువ్వడా మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ పార్టీ పెట్టిన గ్యారంటీల గోవింద అయ్యాయని పాటతో రైతు ఋణమాపి,తులం బంగారం,మహాలక్ష్మి పథకం,విద్యుత్, రైతు బంధు,నిరుద్యోగ భృతి గోవింద గోవింద అంటూ కార్యకర్తలతో శృతి కలిపి గోవింద అంటూ పాటతో ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శించారు.ఇంత వరకు అభ్యర్థిని ప్రకటించాయి కాంగ్రెస్ జరబోవు పార్లమెంట్ ఎన్నికల్లో 8మంది బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుస్తున్నారని మొదటి గెలిచేది నామ.నాగేశ్వరావుని జోస్యం చెప్పారు.ఈనెల 24న నామినేషన్ కార్యక్రమం ఉంటుందని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమలో మండలపార్టీ అధ్యక్షులు వై.చిరంజీవి, కిలారు.కిరణ్, దేరంగుల.బ్రహ్మ%శీ%, చెల్లా. మోహన్ రావు, బాబులాల్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# శుభ వేడుకలో డీలర్ల సంఘం నాయకులు..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఎప్రిల్ 20)మండలం మాణిక్యారం రేషన్ డీలర్ కుర్సం నాగేశ్వరరావు కుమార్తె వివాహ వేడుకకు కారేపల్లి మండలం రేషన్ డీలర్స్ ఆసోసియేషన్ నాయకులు హాజరైనారు. శనివారం మాణిక్యారంలో జరిగిన ప్రధాన వేడుకకు డీలర్స్ ఆసోసియేషన్ నాయకులు దారావత్ భద్రునాయక్, బానోత్ తారాచంద్, మూతి వీరస్వామి ఎల్లబోయిన వెంకన్న, కేలోత్ సూర్యకుమార్, దారావత్ శ్రీనివాస్, ఎట్టి నాగేశ్వరరావు, వీరభద్రం, నాగేశ్వరారవు, నాగరత్నం, మంగతాయారు, వీరభద్రమ్మ, అభిమన్యూ, బానోత్ బాసు లు హాజరై వధువును ఆశీర్వదించారు.

# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి, సూర్య టౌన్ న్యూస్**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,ఆంద్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు 74వ జన్మదిన వేడుకలు పట్టణంలో తెలుగు దేశం క్యాంపు కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం సీనియర్ నాయకులు పోట్రు రామారావు ఆద్వర్యంలో తెలుగుదేశం నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోట్రు వెంకట రామారావు,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తిమ్మిడి రాంబాబు, పట్టణ అధ్యక్షులు వినుకొండ రమేష్,తెలుగుయువత నాయకులు మల్లూరు మోహన్,ఉండవల్లి శ్రీకాంత్ ,నాయకులు పరుచూరి రమేష్, రాము, కోటయ్య, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఖండించాలి



**సత్తుపల్లి, సూర్య టౌన్ న్యూస్**

దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక ప్రజావ్యతిరేక విధానాలు, రైతు వ్యతిరేక, మహిళా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో నరేంద్ర మోడీని ఓడించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు .ఉపాధి హామీ కార్మికుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తాను అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఇస్తామని, ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, ధరలు తగ్గిస్తామని, అవినీతి అంతం చేస్తామని చెప్పిన మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత సామాన్యుడు బతకలేని పద్ధతుల్లో ధరల మీద ధరల పెంచి నల్లధనం గురించి అడిగితే తెల్ల మొహం వేస్తున్నారని, నిరుద్యోగ యువతకు మొండి చేయి చూపారని రానున్న ఎన్నికల్లో మోడీకి బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య సత్తుపల్లి డివిజన్ నాయకులు సిపిఐ కార్యదర్శి ఎస్కె లాల్ మహమ్మద్, ఎస్.కె రంజాన్ బి ,యువజన సమైక్య ఏఐవైఎఫ్ నాయకులు ఎస్కె హమీద్ ,తిన్న పోయిన రామారావు, పుల్లారావు ,రాధ ,ఆదెమ్మ, గురు ప్రసాద్, వెంకటేశ్వరరావు, ప్రసాదు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చెరుకూరి జన్మదిన వేడుకలు

**-చెరుకూరి జన్మదినం సందర్భంగా :**

**-మట్టా యూత్ సభ్యులు ఆధ్వర్యంలో త్రాగు నీరు, మజ్జిగ వితరణ :**



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్ (20) :**

మండల పరిది లింగాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, చెరుకూరి అనిల్ చౌదరి జన్మదినం సందర్భంగా, కల్లూరు పట్టణంలో గల చంద్రు పట్ల రోడ్డులో శనివారం ప్రయాణికులకు, బాటసారులకు రోజు రోజుకు పెరుగుతున్న అత్యధిక ఉష్ణోగ్రతల వల్ల, బాటసారులు, ప్రయాణికులు, ప్రజలందరూ, అప్రమత్తంగా ఉండాలనే ఉద్దేశ్యంతో, అనిల్ చౌదరి జన్మదినం సందర్భంగా, చల్లటి త్రాగు నీరు, మజ్జిగ పంపిణీ చేశారు. సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు, డాక్టర్ మట్టా రాగమయి, దయానంద్ విజయకుమార్ లకు వారు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, బాగం ప్రభాకర్ చౌదరి , యాసా శ్రీ కాంత్, మట్టా రామకృష్ణ,ధామాల సురేష్ బాబు, బొల్లిపోగు రవి, బొడ్డు తిరుపతరావు గౌడ్, నరుకుళ్ళ సురేష్, వలసాల నరేంద్ర బాబు లు అనిల్ చౌదరి కి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ లో చేరిన సీపీఎం ముఖ్య నేతలు



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**

రూరల్ మండలం కాచిరాజుగూడెం గ్రామానికి చెందిన సిపిఎం ముఖ్య నాయకులు శనివారం నాడు బీజేపీ లో చేరారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవి అధ్వర్యంలో పార్టీ పార్లమెంటు క్యాంపు కార్యాలయంలో బీజేపీ పార్లమెంటు అభ్యర్థి వినోద్ రావు సమక్షంలో అద్దంకి గురున్నాథం, గోపి, మహేష్, సాయి, వెంకటేష్, హరి, సురేష్, ఉపేందర్, చైతన్య, మహేష్, నర్సింహా, వీరబాబు, హరికృష్ణ, శంకర్, ఏలూరి కిరణ్ 50 మంది యువకులు నరేంద్ర మోడీ గారు చేస్తున్న అభివృద్ధికి, పేద బడుగు బలహీన వర్గాలు కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీ లో చేరారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి విజయం కోసం కృషి చేయాల్సిందిగా వినోద్ రావు వారిని కోరారు. గత ప్రభుత్వాలు బడుగు బలహీన వర్గాలకు చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. ఎన్నికల్లో గెలిచిన తరువాత వారి స్వలాభం కోసం చూసుకున్నారే కానీ జిల్లా అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. ఈసారి ఖమ్మంలో కమలం జెండా ఎగరడం ఖాయమన్నారు.ఈ సందర్భంగా నున్న రవి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభంజనం మాత్రమే కొనసాగుతుందన్నారు. గిరిజనులకు కేవలం బీజేపీ మాత్రమే న్యాయం చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు భాన్య నాయక్, గజ్జెలశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం చేయండి

## – అత్త ,భర్త వేదింపుల నుండి కాపాడాలంటూ ధర్నా



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**
తల్లితో కలిసి భర్త వేధింపులకు పాల్పడుతున్నాడని ,అత్త భారి నుండి కాపాడి తనకు న్యాయం చేయాలని వేడుకుంటుంది ఓ అభాగ్యురాలు. పట్టణంలోని కృషి బైపాస్ రోడ్ లో శనివారం భర్త ఇంటి ముందు భార్య ధర్నాకు దిగింది.తల్లి తో(అత్త) కలిసి తన భర్త వేధింపులకు గురి చేస్తున్నారని కుటుంబ సభ్యులతో కలిసి భర్త ఇంటిముందు బైఠాయించి ఆందోళన చేపట్టింది. ఖమ్మం జిల్లా ,వెంకటాయపాలెం కు చెందిన సంపూర్ణ కు, సత్తుపల్లి కి చెందిన సతీష్ కు 2018లో వివాహమైంది.కొద్దిరోజులు బాగానే ఉన్నప్పటికీ ఆ తరువాత తల్లి మాటలు విని తన భర్త అకారణంగా తనను వేధించటం మొదలు పెట్టాడని, బాబు పుట్టిన తరువాత భర్త తీరులో మార్పు వస్తుందని ఆశతో ఉన్నానని ,అయినా రాలేదని వాపోయింది. అత్త, ఆడపడుచు,భర్త ముగ్గురు కలిసి తనను వేరుగా చూస్తూ హింసి స్తున్నారని ,సరైన ఆహారం కూడా పెట్టకుండా ఇబ్బందులు పెట్టారని సంపూర్ణ కన్నీటి పర్యంతమైంది.కనీసం బిడ్డ బాగోగులు కూడా చూడకుండా తన భర్త నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తనను వదిలించుకునేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆరోపిస్తూ తన పుట్టింటి కుటుంబ సభ్యులతో కలిసి తనకు న్యాయం చేయాలని తన బిడ్డ ఆలనా,పాలన చూసుకోవాలని వేడుకుంది.విషయం పోలీస్ స్టేషన్ కు చేరటంతో భర్తకు కౌన్సిలింగ్ ఇచ్చి, భార్య,భర్తలను ఒకటి చేశారు పోలీసులు.

# లూప్ ల్కెన్ లేక కారేపల్లి రైల్వే స్టేషన్‌లో నిచిన బెల్గావీ ఎక్స్‌ప్రెస్ ..

## –త్రాగునీటి కోసం అవస్థలు పడ్డ ప్రయాణికుల...







**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి( కారేపల్లిఎప్రిల్ 20) మండలం కారేపల్లి రైల్వే స్టేషన్‌లో భద్రాచలం రోడ్( కొత్తగూడెం) నుండి బెల్గావీ వెళ్తున్న బెల్గావీ ఎక్స్‌ప్రెస్ రైలు శనివారం రాత్రి గంట సేవు నిలిచిపోయింది .కారేపల్లి రైల్వే స్టేషన్‌కు సాయంత్రం 5.30 గంటలకు రావల్సిన బెల్గావీ గంట లేటుగా 6.30 గంటలకు చేరుకుంది.గార్ల మండలం పోచారం రైల్వే స్టేషన్‌లో ఉన్న మూడు ల్కెన్లపై రైలు ఉండటంతో లూప్ ల్కెన్ ఖాళీ లేక బెల్గావీ ఎక్స్‌ప్రెస్‌ను రైల్వే ఆధికారులు కారేపల్లిలో నిలిపివేశారు.గంట సేవు బెల్గావి ఎక్స్‌ప్రెస్ రైలు కారేపల్లి రైల్వే జంక్షన్‌లో నిలిచిపోయింది.దీంతో రైలులో ప్రయాణిస్తున్న ప్రయణికులు అవస్థలు పడ్డారు. స్టేషన్‌లో త్రాగునీటి వసతి లేకపోవటంతో త్రాగునీటి కోసం వారు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. కనీస సౌకర్యాలు లేని కారేపల్లి రైల్వే స్టేషన్.రైల్వే స్టేషన్ నుంచి బస్టాండ్ వరకు ఉరుకులు పరుగులు మంచినీరు కోసం ప్యాసింజర్లు.ఈ విషయమై స్టేషన్ మాస్టర్ శరణ్‌కుమార్ మాట్లాడుతూ పోచారం స్టేషన్ లూప్ ల్కెన్ ఖాళీ లేక రైలు నిలిపివేయటం జరిగిందన్నారు. రైలు ను ఆనౌన్స్ చేసిన అనంతరం కదిలించటం జరిగిందన్నారు.

# వడదెబ్బ ముప్పు...అప్రమత్తంగా మెలుగు

## –మండల ప్రాథమిక వైద్యాధికారి డా. స్రవంతి






**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
మండలంలో ఈసారి వేసవికాలం ఆరంభంలోనే భిన్న వాతావరణం ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోందని వేసవి ఉష్ణోగ్రతలు సహజంగానే వృద్ధులు, చిన్నారులపై అధిక ప్రభావం చూపుతుందని, వడదెబ్బ ముప్పుకు గురికాకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మండల ప్రాథమిక వైద్యాధికారి డా. స్రవంతి అన్నారు. శనివారం మండల పరిధిలోని సీతానగరం, తూటికుంట్ల, పెద్దబీరవల్లి, రాయన్నపేట గ్రామాలలో వైద్య శిబిరాలను నిర్వహించి ఆయా గ్రామాల ప్రజలకు, ఉపాధి కూలీలకు ఎంపీడీవో ఎల్ రాజుతో కలిసి వడదెబ్బపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించి సీతానగరం గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాల అమలు తీరును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల ప్రాథమిక వైద్యాధికారి డా. స్రవంతి మాట్లాడుతూ... వేసవికాలంలో వడదెబ్బపై ప్రజల అప్రమత్తంగా ఉండాలని, రోజురోజుకు ఎండలు పెరుగుతున్నందున ప్రజలు వడదెబ్బకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. వడదెబ్బ కారణంగా శరీర ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరగడం తీవ్రమైన తలనొప్పి, నాడి వేగంగా కొట్టుకోవడం, శరీరంలో నీటి శాతం కోల్పోవడం, నాలుక ఎండి పోవడంలాంటి లక్షణాలు ఉన్నట్లయితే సన్ స్ట్రోక్ కు గురైనట్లుగా గ్రహించాలని తెలిపారు. వడదెబ్బ తగిలిన వారిని ముందుగా నీడలోకి తీసుకువెళ్లడం ఆ వ్యక్తి పాదాలను ఎత్తులో పెట్టే విధంగా చూడాలని అలాగే చల్లని నీరు త్రాగించడం చల్లని నీటిలో ముంచిన గుడ్డతో శరీరమత తుడవడం మెడ, చాతిపై ఐస్ ప్యాక్స్ తో అమర్చడం చేసి ఫ్యాన్ గాలి తగిలే విధంగా వ్యక్తిని ఉంచడం లాంటి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు ఎండ దెబ్బకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా శీతల పానీయాలు సేవించాలని, తరచుగా మంచినీళ్లు అధికంగా తాగాలని అన్నారు. ఎండలో సాధ్యమైనంతవరకు వెళ్ళరాదని తప్పని స సరి పరిస్థితుల్లో వెళ్ళవలసి వస్తే గొడుగులు, తలపాగా, టోపీలు ధరించాలని ఆయన సూచించారు. అనంతరం వైద్య శిబిరాలు నిర్వహించిన గ్రామాల్లోని ప్రజలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శ్రీనివాసరావు సూపర్వైజర్లు దానయ్య రాజ్యలక్ష్మి స్వర్ణమార్తా మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ మరియు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రూ.3.34 కోట్ల విలువైన బంగారం పట్టివేత..!

## –హైద్రాబాద్ నుంచి ఖమ్మం జ్యూయలరీ కి తరలిస్తుండుగా

## –జిల్లా సరిహద్దు చెకోపోస్టు వద్ద తనీఖీలలో గుర్తింపు,–సరైనా ఆధారాలు చూపటంతో పంపించిన వైనం




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
పార్లమెంట్ ఎన్నికల నేపధ్యంలో తనీఖీలు విస్తృతంగా చేపట్టారు. ఖమ్మం జిల్లా సరిహద్దు చెకోపోస్టు వద్ద శనివారం భారీ ఎత్తున బంగారం ను పట్టుకున్నారు.సరైనా ఆధారాలు చూపటంతో పంపించారు.వివరాలు ఇలా ఉన్నాయి.ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి వద్ద ఏర్పాటు చేసిన జిల్లా సరిహద్దు చెకోపోస్టు వద్ద వాహన తనీఖీలలో భాగంగా శనివారం తనీఖీలు చేస్తుండుగా.... రూ.3.34 కోట్ల విలువైన బంగారం ను గుర్తించారు. హైద్రాబాద్ లోని బంగారం షోరూం నుంచి మొత్తం 12 రకాల బంగారం ను సూర్యాపేట జిల్లాలోని మిర్యాలగూడెం,ఖమ్మం జ్యూయలరీ దుకాణాలకు పంపిస్తున్నట్లు తెలిసింది. అందులో మిర్యాలగూడెం కు చెందిన ఓ జ్యూయలరీ దుకాణం లో ఒక రకమును అందించారు.మిగిలిన 11 రకాల బంగారం ఖమ్మం లోని పలు బంగారం దుకాణాలకు తీసుకొస్తున్నారు. తనిఖీల్లో గుర్తించడంతో దాదాపు రెండు గంటల పాటు తనిఖీలు చేపట్టారు. విషయమును చెక్పోస్ట్ అధికారులు జిల్లా నోడల్ అధికారి మధుసూదన్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే కూసుమంచి సీఐ జనార్ధనకు ఫ్లయింగ్ స్ కార్డు పాలేరు అధికారి జి వేణు మనోహర్ లను ఘటనా స్థలం కి వెళ్లి విచారించాలని ఆదేశించారు. ఈ మేరకు ఇరువురు అధికారులు పరిశీలించారు. హైదరాబాద్ షో రూమ్ లో డెలివరీ ఖమ్మంలోని బంగారం దుకాణాల ఆర్డర్ ఆధారాలు రసీదులను పరిశీలించారు. పూర్తిస్థాయిలో పక్క ఆధారాలు ఉండడంతో వాహనమును పంపించారు. ఈ కార్యక్రమంలో పైనంపల్లి చెక్పోస్ట్ అధికారులు నరేష్, ప్రసాద్,పోలీసులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 74వ జన్మదిన వేడుకలు పట్టణంలోని సుభాష్ చంద్రబోష్ విగ్రహం వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ జిల్లా ఉపాధ్యక్షుడు బొంతు శ్రీనివాసరావు ఆద్వర్యంలో కేక్ కట్ చేసి,మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మోరంపూడి రవి ,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కోటా సత్యనారాయణ ,జూపాటి పాపారావు, బీసీ సెల్ మండల పార్టీకంచర్ల వెంకటేశ్వరరావు, గుత్తా వెంకటేశ్వరరావు , కంచర్ల వెంకటేశ్వరరావు,బొంతు చిన్న వెంకయ్య ,వడ్లపూడి వేణు తదితరులు పాల్గొన్నారు.